విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శనివారం 1 మార్చి, 2025. 4 పేజీలు

కోవూరు అభివృద్ధికి సహకరించండి

మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే విజ్ఞప్తి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2025-26 బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారితో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కొద్దిసేపు మాట్లాడారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీకి వెళ్లిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ లాబీలో నారా లోకేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా బడ్జెట్ కేటాయింపులపై వారు మాట్లాడారు. కోవూరు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, పెండింగ్ ప్రాజెక్టులను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. కోవూరు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ అంశాలను ఆమె నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు.

అభివృద్ధి,సంక్షేమంతోపాటు

హామీల అమలు బడ్జెట్: ఎంపి

విశాలాంధ్ర- బ్యూరో నెల్లూరు : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన 2025-26 పూర్తిస్థాయి బడ్జెట్ అన్ని వర్గాల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు.రాష్ట్ర పునఃనిర్మాణం దిశగా రూ.3.22 లక్షల కోట్లతో అభివృద్ధి,సంక్షేమమే ఎజెండాగా బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు భారీ కేటాయింపులు చేయడం సంతోషదగ్గ విషయమన్నారు. వ్యవసాయశాఖ బడ్జెట్ 48,340 కోట్లు కేటాయించడం ద్వారా ఇది రైతు పక్షపాత ప్రభుత్వమని నిరూపించిందన్నారు. వ్యవసాయంపై ప్రధానంగా ఆధారపడిన నెల్లూరు జిల్లాలో లక్షలాదిమంది రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు రూ.18,020 కోట్లు అధిక కేటాయింపులు చేయడం హర్షించదగ్గ విషయమని ప్రస్తావించారు. బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్ ద్వారా బడ్జెట్ లో 23,260 కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని, ఆరోగ్యశాఖకు రూ.19,265 కోట్లు, పాఠశాల విద్యకు రూ.31,806 కోట్లు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధికి రూ.18,848 కోట్లు, పురపాలన శాఖకు బడ్జెట్?లో రూ.13,862 కోట్లతో ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. అభివృద్ధి ఫలాలు అందరికీ అందేలా కేటాయింపులు చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమైందని కొనియాడారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను

రైతులు వినియోగించుకోవాలి:జెసి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :ధాన్యం రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు విక్రయించుకునేందుకు అనుకూలంగా జిల్లాలో 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. నెల్లూరు రూరల్ మండలం కలివేళిపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన సదుపాయాలు, తేమ శాతాన్ని పరీక్షించే పరికరాలు, సరిపోవు గోతపు సంచులు, హమాలీలు తదితర విషయాలను పరిశీలించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దళారుల బారిన పడి రైతులు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందవలసిందిగా రైతులకు సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని కోరారు. ఈ సందర్భంగా కలివేళి పాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘానికి వే బ్రిడ్జి, అదనపు గిడ్డంగి ఏర్పాటు చేయవలసిందిగా రైతులు కోరగా తగు ప్రతిపాదనలు పంపవలసిందిగా డిసిఒకు సూచిం చారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల సక్రమ నిర్వహ ణకు సహకార, పౌరసరఫరాల, వ్యవసాయ అధికారులు సంయుక్తంగా కృషి చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప, పౌర సరఫరాల సంస్థ డి యం అర్జున్ రావు,డీఎస్ఓ అంకయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆనం వంశంలో కబ్జా చేసిన చరిత్ర లేదు: ఆనం విజయకుమార్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: వైయస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి సిద్ధారెడ్డి పాలెం లోని వారి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూఆనం కుటుంబానిది ఒక చరిత్ర..నేటికి మా కుటుంబం గురించి అందరూ చెప్పుకుంటుంటారు. అలాంటి ఉన్నత విలువలు కలిగిన కుటుంబానికి చెందిన మేము ఏనాడు భూకబ్జాలకు పాల్పడలేదు.. పాల్పడినట్లు చరిత్రలోనే లేదని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. గత రెండుమూడు రోజల నుంచి ఓ ఛానల్‌లో ప్రభుత్వ స్థలాన్ని వైయస్ఆర్సీపీ నేత కబ్జా అంటూ అసత్య వార్తను ప్రచారం చేస్తున్నారు. వాస్తవ విషయాలను వెల్లడించారు.1946లో నెల్లూరు నగరంలోని ముత్తుకూరుగేట్ సెంటర్, సర్వేపల్లికాలువ ప్రక్కనే ఉన్న స్థలం ఓరుగంటి వెంకట రెడ్డి కి చెందినదని అందులో ప్రభుత్వ అనుమతులు పొంది వెంకట కృష్ణ రైస్‌మిల్లు నిర్మించారన్నారు. ఆ రైస్‌మిల్లును ఓరుగంటి వెంకట రెడ్డి కుమార్తెనాతల్లి వెంకటరమణమ్మకు రాసివ్వడం జరిగిందన్నారు. వెంకటరమణమ్మ చింతారెడ్డిపాళెంకు చెందిన ఆడపచు అని ఆమెను తన తండ్రి ఆనం వెంకటరెడ్డి వివాహం చేసుకున్నారని తెలియజేశారు. రైస్‌మిల్లులో మా నలుగురు అన్నదమ్ములకు సమాన భాగం ఉండేలా మా తల్లి సెటిల్‌మెంట్ పత్రం రాసిపెట్టిందని ఆపత్రం తన వద్దే ఉందని మీడియాకు చూపించారు. తమ ఇంటికి సంబంధించిన పలు విషయాల్లో ఒకటైన రైసుమిల్లుకు సంబంధించిన విషయాలను మొదటి నుంచి తానే చూసుకునేవాడినని వెల్లడించారు. ఈవాస్తవాలు తెలుసుకోకుండా అవాస్తవాలతో బురదజల్లే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. జర్నలిజం అన్నా, జర్నలిస్టులు అన్నా తమ కుటుంబంలోని అందరికి ఎంతో అభిమానమని ఎప్పుడు గౌరవిస్తూనే ఉంటామన్నారు. అయితే దురదష్టవశాత్తు కొంత మంది జర్నలిజం విలువలను దిగజార్చేలా వ్యవహరించడం సరికాదని హితవు పలికారు. నాపైనే కాకుండా ఆనం కుటుంబంపైన ఇటువంటి బురదచల్లే ప్రయత్నం చేస్తే మాత్రం ఉపేక్షించేది లేదన్నారు. ఎవరైతే ఇటువంటి దుష్ప్రచారానికి పాల్పడుతున్నారో అటువంటి వారు ఆనంకుటుంబాన్ని విమర్శించే ముందుఒకసారి ఆలోచించుకోవాలని సూచించారు. స్కూటర్‌పై తిరుగుతున్న సమయంలో ఆస్కూటర్‌కి ఆయిల్ లేకపోతే ఆసమయంలో ఏవిధంగా ఉన్నామనే విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. స్కూటర్‌పై తిరిగే వ్యక్తికి నేడు వేలకోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఆనం ఆస్తి అంటే ప్రజల మన్నలు పొందడమేనన్నారు. తాతలు ఇచ్చిన ఆస్తిని కర్పూరంలూ ఖర్చు చేసుకుంటూ తమ జీవతాలను కొనసాగిస్తున్నామే తప్పపొట్టేపాళెంలో వందలాది టాక్టర్లతో ఇసుకదోపిడి, అదేవిధంగా నరసింహకొండ వెనుక ఎర్రగ్రావెల్, మట్టి అక్రమంగా దోపడి, భూకబ్జాలు, దౌర్జన్యాలకు పాల్పడి కోట్లు కూడబెట్టుకున్నట్లుగా ఆనం కుటుంబంలో ఉన్న వాళ్లెవ్వరూ కూడా మొదటి నుంచి నేటికి కూడా అటువంటి వాటికి దూరంగా వుంటామన్నారు.

ప్రత్యామ్యాయ ఉపాధి చూపించకుంటే ఉద్యమమే

ఏపీ విద్యుత్ మీటర్స్ యూనియన్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కుంచాల సిద్దయ్య

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: ప్రభుత్వాలు స్మార్ట్ మీటర్లు తీసుకువచ్చి మా ఉపాధి కోల్పోయేలా చేస్తుంది అని, దానికి ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించకపోతే ఉద్యమం తప్పదని ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్స్ యూనియన్ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి కుంచాల సిద్దయ్య హెచ్చరించారు. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిద్దయ్య మాట్లాడుతూ ఇటీవల జరిగిన మహాసభలో మాకు ఉపాధి కల్పించకపోతే భవిష్యత్తు కార్యాచరణలను రాష్ట్ర కమిటీ తీర్మానించిందని అందులో భాగంగా మార్చి 1వ తేదీ నుండి నల్ల బ్యాడ్జీలు కట్టుకొని మేము విధుల్లోకి వెళ్ళటం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేకమార్లు ఎంపీలకు, ఎమ్మెల్యేలకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వినతి పత్రాలు అందజేసిన వారు మౌనంగా ఉన్నారే తప్ప మాకు న్యాయం జరిగేటట్టు లేదని, మాకు ఉపాధి కల్పించకపోతే ఉద్యమం తీవ్రతరం చేయటం జరుగుతున్నదని హెచ్చరించారు. మార్చి 15 నుండి 27వ తేదీ వరకు జిల్లాలోని విద్యుత్ ఉన్నతాధికారులకు, కలెక్టర్లకు మరోసారి మా న్యాయమైన డిమాండ్లను వినతి పత్రం రూపంలో అందించటం జరుగుతుందని, అప్పటికి మా డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకపోతే ఏప్రిల్ 1 నుండి మీటర్ రీడర్స్ అందరూ సమ్మెలోకి దిగడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఫిబ్రవరి 4వ తేదీ చలో విజయవాడ పిలుపుతో మా ఉద్యమం తీవ్రతరం చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ఆనంద మోహన్, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్స్ రీడర్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇ.మాల్యాద్రి, కందుకూరు డివిజన్ అధ్యక్షుడు డి శ్రీను, కోశాధికారి జే.రాము, రీడర్స్ మల్లికార్జున, వంశీకృష్ణ, మధు, కుమార్, శివ, చరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు. పాల్పడినటువంటి పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ఇంకోసారి నాపైన కానీ ఆనం కుటుంబంపైనా కాని తప్పుడు సమచారం ఇచ్చి దుష్ప్రచారాలు చేయించాలని చూస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు.

బడ్జెట్‌లో సామాన్య ప్రజలకు మొండి చేయి మిగిల్చారు: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: శాసనమండలి ఆవరణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలి సభ్యులతో కలిసి తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గత ఏడాది ఎన్నికల సందర్భంగా ఉద్యోగులు, నిరుద్యోగులను కూటమి పార్టీలు హామీలతో ఆకట్టుకున్నారు. బడ్జెట్ లోని డొల్లతనంపై సభలో నిలదీస్తామన్నారు.

ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ

విశాలాంధ్ర – దగదర్తి : శివరాత్రి సందర్భంగా మొగిలిచర్ల, లింగసముద్రం క్షేత్రములకు కావలి డిపో నుండి 25 ప్రత్యేక బస్సులు భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేయడం జరిగిందని, కావలి డిపో సిబ్బంది విశేషకృషి చేసి కిలోమీటర్ కు 54.19 రూపాయలు ఆదాయం మరియు బస్సుకు 105 సీట్ల భర్తీ శాతం సాధించరని డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. గత సంవత్సరం కంటే మూడు శాతం అదనంగా సీట్ల భర్తీ సాధించడం జరిగిందని, దీని కొరకు కావలి డిపో నందు 25 బస్సులకు సర్వీసు చేసిన కండక్టర్లు డ్రైవర్లు మరియు వాలంటీర్లకు, సహకరించిన ట్రాఫిక్, మెకానికల్ ,ఆఫీస్ మరియు సెక్యూరిటీ సిబ్బందికి, యూనియన్ నాయకుల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ యం కల్పనా రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) యస్.కే ఖాదర్ మొహిద్దీన్, ట్రాఫిక్ సూపరింటెండెంట్ యం రామకృష్ణ, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ డే

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రంలోని బివిఎస్ఆర్ జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ నందు సైన్స్ దినోత్సవం కార్యక్రమంను ప్రధానోపాధ్యాయులు ఎస్డి అబ్బాస్ ఆలీ ఆధ్వర్యంలో సైన్సు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి 2 జి శేషగిరిరావు. హాజరయ్యారు ఈ కార్యక్రమం గురించి విద్యార్థులతో మాట్లాడుతూ సైన్స్ యొక్క ప్రాముఖ్యత ,ఆవశ్యకత శాస్త్రవేత్తల పరిశోధనలు విద్యార్థులకు అవగాహన కలిగించారు, అనంతరం విద్యార్థులు చేసిన ప్రయోగాలను పరిశీలించి బాగా చేసిన విద్యార్థులను మరియు సైన్సు ఉపాధ్యాయులను అభినందించారు .. ప్రయోగాలు బాగా చేసిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందజేశారు,ఈ కార్యక్రమంలో సిహెచ్ మల్లికార్జునరెడ్డి బి, శ్రీనివాసులు మరియు సైన్సు ఉపాధ్యాయులు ఓబులేసు దయాకర్ విజయ్ కుమార్ మహిళ సైన్సు ఉపాధ్యాయులు , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ఫోటో, వీడియో గ్రాఫర్స్ ఎన్నికలు

విశాలాంధ్ర -కావలి: కావలి ప్రొఫెషనల్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు హోరా హోరీగా జరిగాయి. శుక్రవారం జరిగిన పోలింగ్ లో ఎన్నికల క్రతువు ముగిసి అక్షయ క్రియేషన్స్ యజమాని ప్రసాద్ అధ్యక్షుడిగా 81 ఓట్ల మెజార్టీతో గెలిపొందారు. కాగా గత 15 రోజులు క్రితం కావలి ప్రొఫెషనల్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు వేడి రాజుకుంది. 2012 లో అసోసియేషన్ ఏర్పడినప్పటి నుంచి ఏకగ్రీవంగా ఎన్నికలు జరుగుతుండేవి. 296 మంది సభ్యులు ఉన్న కావలి ప్రొఫెషనల్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కు ఈ సారి బ్యాలెట్ రూపంలో ఎన్నికలు జరిగాయి. కామాక్షి దేవి స్టుడియో అధినేత కామక్షి శ్రీను, సోని డిజిటల్ స్టూడియో యజమాని ఫయాజ్, అక్షయ క్రియేషన్స్ యజమాని ప్రసాద్ లు అధ్యక్షులుగా తలపడ్డారు. ఈ ముగ్గురు అధ్యక్షులుగా ఉండి మిగిలిన కార్యనిర్వాహక కమిటీ సభ్యులతో మూడు ప్యానల్ లు ఏర్పడ్డారు. అంటే కావలి ప్రొఫెషనల్ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మూడు గ్రూపులుగా ఏర్పడ్డారు. ఎన్నికలు ను తలపించేలా ప్రచారం, విందులు, ఎత్తులు, పై ఎత్తులు, వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో మూడు ప్యానల్ లు ఎన్నికల గోదాలో దిగాయి. కాగా తొలి నుంచి ప్రసాద్ ప్యానల్ ఇంటి స్థలాలు ఇస్తామంటూ ఆకర్షణీయమైన హామీలతో పాటు, ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తమకు సహకరస్తామని హామీ ఇచ్చారని చేసిన ప్రచారం చేశారు. దీంతో పోటీలో ఉన్న మిగిలిన ఇద్దరు ప్యానల్ కమిటీ లు కాకవికలమైపోయాయి. ప్రసాద్ ప్యానల్ ప్రచార వ్యూహాలను మిగిలిన రెండు ప్యానల్స్ తిప్పికొట్టలేకపోయాయి. దీంతో ఫయాజ్ కు 96 ఓట్లు, కామాక్షి శ్రీను 15 ఓట్లు తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ప్రసాద్ 177 ఓట్లు సాధించి అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకున్నాడు.

గ్రామీణ శ్రేయస్సు ముందడుగు వేస్తున్నదని జిల్లా లీడ్ బ్యాంకు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: కేంద్ర బడ్జెట్ తర్వాత దేశంలో వ్యవసాయం ,గ్రామీణ శ్రేయస్సు ముందడుగు వేస్తున్నదని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గత దశాబ్దంలో వ్యవసాయ రుణం వేగవంతమైన వృద్ధిని చూసిందన్నారు. వ్యవసాయానికి క్షేత్ర స్థాయి రుణాన్ని పెంచడంలో సవరించిన వడ్డీ రాయితీ కీలక పాత్ర పోషించిందన్నారు. స్వల్పకాలిక దీర్ఘకాలిక క్రెడిట్ ఆకట్టుకునే వృద్ధిని చూపించిందనీ, 2014-15 నుండి 2024-25 మధ్య 12.98% కాంపౌండెడ్ వార్షిక వృద్ధి రేటు రూ. 8.45 లక్షల కోట్ల నుండి రూ. 25.48 లక్షల కోట్లకు పెరిగిందన్నారు అదే కాలంలో చిన్న రైతులకు రుణ సదుపాయం రూ. 3.47 లక్షల కోట్ల నుండి రూ. 14.40 లక్షల కోట్లకు పెరిగిందన్నారు . 2018లో పశుసంవర్ధక మరియు మత్స్య సంపదకు కూడా %ఖజజ% రుణాలు విస్తరించబడ్డాయనీ, ఈ ప్రయత్నాలకు మద్దతుగా 2024-25లో బడ్జెట్ కేటాయింపులు రూ. 6000 కోట్ల నుండి రూ. 22600 కోట్లకు గణనీయంగా పెరిగాయన్నారు. 2025 బడ్జెట్ ప్రకటన కేసీసీ ద్వారా క్రెడిట్‌లోమెరుగుదలను ప్రకటించిందన్నారు.7.70కోట్లమందిరైతులు,మత్స్యకారులు పాడి రైతులకు స్వల్పకాలిక రుణాలను సులభతరం చేస్తుందన్నారు. సవరించిన వడ్డీ రాయితీ కింద రుణ పరిమితిని కేసీసీ ద్వారా3లక్షల నుండి 5.00 లక్షలకు పెంచుతారన్నారు. రైతులు అధిక విలువ కలిగిన ఉద్యానవన, వాణిజ్య పంటలు అనుబంధ కార్యకలాపాలలో పెట్టుబడి పెట్టడానికి ప్రోత్సహించడానికి ప్రోత్సహిస్తుందనీ ఆయన పేర్కొన్నారు.

జాతీయ విజ్ఞాన దినోత్సవంలో ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రదర్శన

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా కందుకూరు జెడ్పి హెచ్ గర్ల్స్ స్కూల్‌లో ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు డీన్ డా. లక్ష్మణరావు ఆధ్వర్యంలో ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహించారు. మల్టీపర్పస్ స్ప్రేయర్, క్రాప్ సేవర్, స్మార్ట్ కూలర్, బయో గ్యాస్ జనరేషన్ వంటి వినూత్న ప్రాజెక్టులు ప్రదర్శనలో ఆకర్షణగా నిలిచాయి.స్కూల్ ప్రిన్సిపల్ కె. ద్వారకా రాణి కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపి, ఇటువంటి ప్రదర్శనలు స్కూల్ విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక అభిరుచిని పెంపొందిస్తాయని అన్నారు. స్కూల్ పి. డి లు యం. రాజ్యలక్ష్మి, కె. ఆది లక్ష్మి ఈ ప్రదర్శన విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించే గొప్ప అవకాశం అని పేర్కొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

सेन्ट्रल बैंक ऑफ़ इंडिया Central Bank of India

SAM బ్రాంచ్: బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్, హైదరాబాద్ జిల్లా
PIN:500017 Mob : 9909968477 /6304903756 E-mail: dgmhyde5133@centralbank.co.in , samhyde5133@centralbank.co.in

అనుబంధం-4-ఏ (రూల్ 8(6)కు నియమం చూడండి)
20.03.2025 న స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)కు నియమంతో చదవగల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటర్)కు తాకట్టుపెట్టిన/చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, ఎస్ఏఎం బ్రాంచ్, హైదరాబాద్, తెలంగాణ యొక్క అధీకృత అధికారిచే లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి తీసుకోబడినవి, దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు మరియు హామీదారు(ల) నుండి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటర్) బకాయిలు దానిపై వడ్డీ &ఖర్చులతో 20-03-2025 నాటికి **రూ.29,21,66,819.00 (ఇరవై తొమ్మిది కోట్ల, ఇరవై ఒక్క లక్షల, అరవైఆరువేల ఎనిమిది పందల పంతొమ్మిది రూపాయలు మాత్రమే)** మరియు డిమాండ్ నోటీసు తేది: **11.09.2018** నాటికి **రూ.23,64,63,713/- (రూపాయలు ఇరవైమూడు కోట్ల అరవైనాలుగు లక్షల అరవై మూడువేల ఏడుపందల పదమూడు)** బకాయిలు రికవరీ కొరకు **20.03.2025** న ఆన్‌లైన్ వెబ్‌పోర్టల్: https://ehkray.in ద్వారా "ఎక్కడ ఏలా ఉన్నది మరియు అక్కడ అలాగే ప్రతిపాదిక" విక్రయించబడును.

ఖాతా/ రుణగ్రహీత/ హామీదారు/ తాకట్టుదారు పేరు మరియు చిరునామా	విక్రయించుటకు ఉద్దేశిస్తున్న తాకట్టుపెట్టిన ఆస్తి యొక్క వివరాలు
అస్తి నెం.1 : (ఏ) మెసర్స్ శ్రీ లక్ష్మి గోవర్ధన రైస్ ఇండస్ట్రీ, మేనేజింగ్ పార్ట్‌నర్స్ : 1) వడ్లమూడి వినోద్ కుమార్ తండ్రి వడ్లమూడి వెంకయ్య 2) శ్రీమతి వడ్లమూడి సుజిత భర్త వడ్లమూడి వినోద్ కుమార్ నివాసం: 27-7-587, సరస్వతి నగర్, మోడ్రన్ స్కూల్ ఎదురుగా, నెల్లూరు-524002 3) శ్రీ.కొమ్మి ధర్మయ్య తండ్రి శ్రీ.కొమ్మి పెంచల్ నాయుడు 4) శ్రీమతి కొమ్మి సునీత భర్త కొమ్మి ధర్మయ్య, నివాసం: ఇ.నెం.27/03/1116-1117, ఫ్లాట్ నెం.203, శ్రీ శ్రీనివాస టవర్, మోడ్రన్ స్కూల్ ఎదురుగా, నెల్లూరు-524002	ఫ్యాక్టరీ భూమి మరియు బిల్డింగ్, పట్టా నెం.110, సర్వే నెం.233/ఏ ఎక 2.273 ఎకరాలు (2.50 ఎకరాలు), బోతపాలెం రోడ్, నాగంబపురం పంచాయతీ, బుచ్చిరెడ్డి పాలెం మండలం, బ్యాంకుకు ఈక్విటబుల్ తనఖా కింద. సరిహద్దులు: ఉత్తరం: ఎస్.శ్రీనివాసలు భూమి, దక్షిణం: పుట్ట లక్ష్మీకాంతమ్మ భూమి, తూర్పు: పైడలలిత భారతి విక్రయించిన కవంకుల విజయ భూమి, పడమర: బొంతపాలెం రోడ్డు.
(బి) ఖాళీ భూమి (వ్యవసాయేతర) రుణగ్రహీతలు: 1) శ్రీ వడ్లమూడి వినోద్ కుమార్ తండ్రి వెంకయ్య, నివాసం: ఇ.నెం.27-7-587, సరస్వతి నగర్, మోడ్రన్ స్కూల్ ఎదురుగా, నెల్లూరు-524002. (సి) ఖాళీ భూమి (వ్యవసాయేతర) 2) శ్రీ వి.మాధవ్ రావు తండ్రి వీరపల్లి వెంకటేశ్వరులు, నివాసం: ఇ.నెం. 27-7-587, సరస్వతి నగర్, మోడ్రన్ స్కూల్ ఎదురుగా, నెల్లూరుకు సంబంధించిన ఖాళీ, వ్యవసాయేతర భూమి (వ్యవసాయ భూమి మార్పిడి)	పట్టా నెం.110, సర్వే నెం.233/ఏ, మెసర్స్ శ్రీ లక్ష్మీ గోవర్ధన రైస్ ఇండస్ట్రీ వెనుక వైపు, బోతపాలెం రోడ్, నాగంబపురం పంచాయతీ, బుచ్చిరెడ్డిపాలెం మండలం, ఎక 0.75 సెంట్ల విస్తీర్ణపు భూమి బ్యాంకుకి సమానమైన తనఖా కింద. సరిహద్దులు: ఉత్తరం: ఎస్.శ్రీనివాసులు భూమి, దక్షిణం: పుట్ట లక్ష్మీకాంతమ్మ భూమి, తూర్పు: సీలింగ్ భూమి, పడమర: పైడలలిత భారతి విక్రయించిన శ్రీ లక్ష్మి గోవర్ధన రైస్ ఇండస్ట్రీ భూమి. పట్టా నెం.110, సర్వే నెం.233/ఏ, మెసర్స్ శ్రీ లక్ష్మీ గోపర్ధన రైస్ ఇండస్ట్రీ వెనుక వైపు, బోతాపాలెం రోడ్, నాగంబపురం పంచాయతీ, బుచ్చిరెడ్డిపాలెం మండలం,ఎక 0.75 సెంట్ల విస్తీర్ణపు భూమి బ్యాంకుకి సమానమైన తనఖా కింద. సరిహద్దులు: ఉత్తరం: ఎస్.శ్రీనివాసులు భూమి.

అస్తి ఐటం నెం.	రిజర్వు ధర:	ఈఎండి	ఈఎండి & పత్రాలు సమర్పించుటక చివరి తేది	బిడ్ పెంపుదల మొత్తం	ఆస్తులను తనిఖీచేయు తేది
1 (A,B,C)	రూ.2,43,00,000/-	రూ.24,30,000/-	19.03.2025 సా.4.00 గం.లకు ముందు	Rs. 50,000/-	19.03.2025 between 11.00AM and 04.00 PM

వేలం తేది& సమయం	**20.03.2025 ఉ.10.00గం.ల నుండి మ.2.00గం.లవరకు** వేలం ముగింపుకి ముందు చివరి ఐదు నిమిషాల్లో బిడ్ చేయబడితే ప్రతి 5 నిమిషాల చొప్పున ఇ-వేలం ముగింపు సమయం పొడగించబడును.
చెల్లింపు విధానం:	ఖాతా నెం.3774093197, ఖాతా పేరు: ఎస్ఏఎం హైదరాబాద్ అడ్జస్ట్‌మెంట్ అకౌంట్, సిబిఐ, హైదరాబాద్ రీజియన్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: బిబిఐఎన్0280808 యొక్క క్రెడిట్‌కు ఆర్టీజిఎస్/ ఎన్ఇఎఫ్‌టి/ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా లేదా హైదరాబాద్ వారి పేరున చెల్లునట్లుగా అథారైజ్డ్ ఆఫీసర్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ రీజియన్ వారిపేరున డిమాండ్ డ్రాఫ్ట్/ పే ఆర్డర్ రూపంలో.

ఖాతా/ రుణగ్రహీత/ హామీదారు/ తాకట్టుదారు పేరు మరియు చిరునామా	విక్రయించుటకు ఉద్దేశిస్తున్న తాకట్టుపెట్టిన ఆస్తి యొక్క వివరాలు
ఆస్తి :2: రుణగ్రహీత: శ్రీమతి కొమ్మి సునీత భర్త శ్రీ.కొమ్మి ధర్మయ్య, నివాసం: ఇ.నెం.27/03/1116-1117, ఫ్లాట్ నెం 203, శ్రీ శ్రీనివాస టవర్, మోడరన్ స్కూల్ ఎదురుగా, నెల్లూరు-524002 మరియు శ్రీమతి యెద్లపల్లి ప్రమీల భర్త శేషయ్య నాయుడు, నివాసం: 27-2-1122, బాలాజీ నగర్, నెల్లూరు-524002.	సర్వే నెం.385-ఏ2, 385-ఏ3, ప్లాట్ నెం.2, డోర్ నెం.1/606 దగ్గర, హనుమాన్ జంక్షన్, కుసుమాల్ హరిజన వాడ, నెల్లూరు బిట్-2, నెల్లూరు జిల్లాలోని శ్రీమతి కె.సునిత మరియు వై.ప్రమీళకు చెందిన గ్రౌండ్ ఫ్లోర్ ఏసి షీట్ బిల్డింగ్. పై పేర్కొన్న ప్లాట్ నెం.2 కలిగిన 21 అంకనాలు మరియు 27 చ.అ.లు లేదా 171 చ.గజాల విస్తీర్ణం. బ్యాంకుకు ఈక్విటబుల్ తాకట్టులోఉంది: ఉత్తరం: బొల్లెపల్లె ప్రసాద్ ప్లాట్ నెం.1 ఈ దిశలో కొలతలు 36-00, దక్షిణం: ప్లాట్ నెం.3 ఈ దిశలో కొలతలు 41'-00", తూర్పు: ప్లాట్ నెం.9 ఈ దిశలో కొలతలు 41-00, పడమర: రోడ్డు ఈ దిశలో కొలతలు: 40-00".

అస్తి ఐటం నెం.	రిజర్వు ధర:	ఈఎండి	ఈఎండి & పత్రాలు సమర్పించుటక చివరి తేది	బిడ్ పెంపుదల మొత్తం	ఆస్తులను తనిఖీచేయు తేది
2	రూ.28,00,000/-	రూ.2,80,000/-	19.03.2025 సా.4.00 గం.లకు ముందు	Rs. 50,000/-	19.03.2025 between 11.00AM and 04.00 PM

వేలం తేది& సమయం	**20.03.2025 ఉ.10.00 గం. నుంచి మ.02.00 గం. వరకు** వేలం ముగింపుకి ముందు చివరి ఐదు నిమిషాల్లో బిడ్ చేయబడితే ప్రతి 5 నిమిషాల చొప్పున ఇ-వేలం ముగింపు సమయం పొడగించబడును.
చెల్లింపు విధానం:	ఖాతా నెం.3774093197, ఖాతా పేరు: ఎస్ఏఎం హైదరాబాద్ అడ్జస్ట్‌మెంట్ అకౌంట్, సిబిఐ, హైదరాబాద్ రీజియన్, ఐఎఫ్ఎస్‌సి కోడ్: బిబిఐఎన్0280808 యొక్క క్రెడిట్‌కు ఆర్టీజిఎస్/ ఎన్ఇఎఫ్‌టి/ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా లేదా హైదరాబాద్ వారి పేరున చెల్లునట్లుగా అథారైజ్డ్ ఆఫీసర్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ రీజియన్ వారిపేరున డిమాండ్ డ్రాఫ్ట్/ పే ఆర్డర్ రూపంలో.

ఆస్తి-1 కొరకు ఇ-వేలం అనునది https://www.ebkray.in/auction-psb/ ద్వారా 20.03.2025 ఉ.10.00గం.లనుండి మ.2.00గం.లు మరియు **ఆస్తి-2 కొరకు** మ.2.00గం.ల నుండి సా.4.00గం.లు 5 నిమిషాల ఆటో పొడగింపులతో. తనిఖీచేయు తేది& సమయం**19.03.2025** న ఉ.11.00గం.ల నుండి సా.4.00గం.లు మరియు ఈఎండి డిపాజిట్‌కు చివరి తేది: **19.03.2025** సా.4.00గం.ల వరకు.
తదుపరి వివరాలు, ప్రాసెస్ కంప్లియన్స్ మరియు నియమ & నిబంధనల డౌన్‌లోడింగ్ కొరకు దయచేసి దర్శించండి: ఎ) https://centralbankofindia.co.in, బి) మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అడ్రస్: https://www.ebkray.in, బిడ్డరుదారులు https://www.ebkray.in ను దర్శించండి అందులో బిడ్డరుదారులకు గైడ్‌లైన్స్ లభించును. లాగిన్ ఐడి &పాస్‌వర్డ్‌ను రూపొందించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్‌ను సమర్పించడం, ఇ-బిడ్డింగ్ ప్రాసెస్ పై శిక్షణ ఇవ్వడంలో సహాయం అవసరమయ్యే ఆసక్తిగల బిడ్డరుదారు వారి సంప్రదించు నెంబరుపై https://www.ebkray.in వారిని సంప్రదించండి లేదా psba@psballiance.com కు ఇమెయిల్ చేయండి. వెబ్ పోర్టల్: https://www.ebkray.in/eauction-psb/ andwww.centralbankofindia.co.inలో అందుబాటులో ఉన్న సేల్ నోటీసు, ఇ-వేలపు నియమ& నిబంధనలు, ఇ-వేలం కార్యాచరణ భాగాన్ని సరిగ్గా చదవాలని వారి బిడ్‌లను సమర్పించే ముందు ఇ-వేలంలో పాల్గొనే ఉద్దేశించిన బిడ్డరుదారులకు సూచించడమైనది మరియు వాటిని ఖచ్చితంగా అనుసరించండి.
ఇ-వేలం ప్రక్రియకు ముందు లేదా సమయంలో ఏదైనా ఇబ్బంది లేదా సహాయం అవసరమైతే వారు ఇ-ఆక్షన్ సర్వీస్ ప్రొవైడర్ (https://www.ebkray.in/eauction-psb/) యొక్క అధీకృత ప్రతినిధిని సంప్రదించవచ్చు.
గమనిక: ఆసక్తిగల బిడ్డరుదారులు ఆస్తుల వివరాలను నిర్ధారించడం కోసం మరియు ఆస్తుల తనిఖీ కోసం బ్రాంచ్ మేనేజర్, చీఫ్ మేనేజర్, ఎస్ఏఎం బ్రాంచ్, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్, పిన్‌కోడ్-500017, హైదరాబాద్ జిల్లా, మొబైల్ నెం.9321634087, 8056040202 ఇ-మెయిల్: dgmhyde5133@centralbank.co.in మరియు samhyde5133@centralbank.co.in వారిని సంప్రదించవచ్చు.

తేది: 21.02.2025, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అల్లీపురం డంపింగ్ యార్డ్ పరిశీలించిన మేయర్

వ్యర్థాల నిర్వహణ పనులను పర్యవేక్షించిన మేయర్ స్రవంతి జయవర్ధన్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్: స్థానిక అల్లీపురం డంపింగ్ యార్డును మేయర్ స్రవంతి జయవర్ధన్ శుక్రవారం సందర్శించి వ్యర్ధాల నిర్వహణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అల్లీపురం డంపింగ్ యార్డ్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కొంత మేరకు దెబ్బతిని కూలిపోయున్నందున, శిథిలమైన చోట అవసరమైన మేరకు గోడను నిర్మించేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని మేయర్ స్రవంతి జయవర్ధన్ అధికారులను ఆదేశించారు.నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్ల నుంచి చెత్త సేకరణ వాహనాల ద్వారా ఇంటింటి నుంచి సేకరిస్తున్న వ్యర్ధాలను అల్లీపురంలోని డంపింగ్ యార్డ్ కు ప్రతిరోజు తరలిస్తారని తెలిపారు. నెల్లూరు నగరంలోని అన్ని డివిజన్ల నుండి తడి - పొడి వ్యర్ధాలను విడివిడిగా సేకరించి ప్రతిరోజు దాదాపు 300 టన్నుల వ్యర్ధాలను డంపింగ్ యార్డ్ కు తరలించి అక్కడినుంచి దొంతాలి యార్డుకు తరలిస్తారని వివరించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పారిశుధ్య పనుల నిర్వహణమీద ప్రత్యేక దృష్టి సారించి ఇందులో భాగంగా పెద్ద ఎత్తున పారిశుధ్య పనులకు నిధులు కేటాయించారని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో క్రమం తప్పకుండా పారిశుధ్య పనులను ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామని మేయర్ తెలియజేసారు. వ్యర్ధాలను డంపింగ్ యార్డ్ కు తరలించే క్రమంలో వాహనాల పైన తప్పనిసరిగా వలలను కప్పి ఉంచి వ్యర్ధాలు రోడ్లపై పడకుండా తగిన జాగ్రత్త చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని సిబ్బందికి మేయర్ సూచించారు. డంపింగ్ యార్డ్ ప్రవేశంలో వాహనాలు ప్రణాళికబద్ధంగా రవాణా అయ్యేలా జాగ్రత్తలు తీసుకొని, ట్రాఫిక్ అంతరాయాలు కలుగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని మేయర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించాలి

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని తెలుగు రాయపురం గ్రామంలోఎంపీపీ పాఠశాల నందు జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జీవీ, మురళీ కృష్ణ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదట నోబెల్ బహుమతి గ్రహీత, భౌతిక శాస్త్రవేత్త అయిన,సి.వి, రామన్, రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ఈ సంవత్సరం మన రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ సంక్షేమం కోసం ప్రపంచ సైన్స్ అనే దిమ్ ను తీసుకున్నారు విద్యార్థులందరూ శాస్త్రీయ విజ్ఞానం, సృజనాత్మకత పెంపొందించుకోవాలని తెలిపారు అనంతరం సైన్స్ ప్రతిజ్ఞను చేయించారు కార్యక్రమంలో హెచ్ఎం జీవీ. మురళీకృష్ణ ఉపాధ్యాయులు ఆర్ వి కృష్ణారెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్ పర్సన్ అమృత, విద్యార్థులు పాల్గొన్నారు.

కమనీయం శివపార్వతుల కళ్యాణం

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి లోని శ్రీ గంగా పార్వతీ వర్ధని సమేత జానకి రామలింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం శివపార్వతుల కళ్యాణం కనుల పండువలా నిర్వహించారు. శివరాత్రి మూడవరోజు ఈ ఆలయంలో శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీ. ఈ క్రమంలో పువ్వాడ రమణయ్య దంపతులు, పులిగుంట మధుమోహన్ రెడ్డి దంపతులు తదితరులు శివపార్వతుల కళ్యాణాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా హరనామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు కుందుర్తి సతీష్ శర్మ శాస్త్రోక్తంగా కళ్యాణ మహోత్సవాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. ఆలయ ప్రాంగణమంతా భక్త జన సందోహం తో నిండిపోయింది.

ప్రగతిశీల మహిళా సంఘం విలీన సభను జయప్రదం చేయండి

13

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మార్చి 8వ తేదీన ఒంగోలు పట్టణంలో . ఆంధ్ర రాష్ట్ర స్థాయిలో గత పది సంవత్సరాల క్రితం రెండుగా ఉన్న మహిళా సంఘాలు మార్చి 8వ తేదీన ఒకే సంఘంగా ఏర్పడుతున్నాయి అందువల్ల మహిళలు ఈ సభకు ఎక్కువ స్థాయిలో రావాలని రాష్ట్ర నాయకురాలు వసంతమ్మ పిలుపునిచ్చారు . సభకు సంబంధించి పోస్టర్లను ఈరోజు ఆఫీసులో ఆవిష్కరించడం జరిగింది. ఈ విలీన సభ వల్ల. రాష్ట్రంలో మహిళా సమస్యలపై పోరాడేందుకు ముందుంటాం.. అట్లాగే కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి ఎక్కువ స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించాలని . అన్ని రంగాలలో మహిళలకు అవకాశాలు దక్కే విధంగా. ఓటమి ప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో కే . వసంతమ్మ. జిల్లా నాయకులు. టీవీ సరోజమ్మ.శ్యామల. ఎం. నిర్మల్. టీ . వెంగమాంబ, కే కళ్యాణి. ఎం, హిమ, సుజాత, భాగ్యం పాల్గొన్నారు

డిప్యూటీ మేయర్‌ను కలిసిన నవనిర్మాణ సేననాయకులు

విశాలాంధ్ర -నెల్లూరు టౌన్: నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్ శుక్రవారం తన ఛాంబర్ కు విచ్చేశారు. మతపెద్దలు ప్రార్థన ల అనంతరం ఆమె ఛాంబర్ లో ప్రవేశించారు. ఈ సందర్భంగా ఆమె ను పలువురు నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు తాళ్లూరి రాము, జిల్లా అధ్యక్షుడు ఆర్కాట్ కుమార్ తదితరులు మర్యాద పూర్వకంగా ఆమె ను కలిశారు. మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు

సెయిల్ థర్మల్ ప్రాజెక్టు వైద్య శిబిరం

విశాలాంధ్ర- ముత్తుకూరు: మండలంలోని పంట పాలెం గ్రామంలో శుక్రవారం నేలటూరు వద్ద ఉన్న సెయిల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సహకారంతో ప్రాజెక్ట్ కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించారు. నోటి, రొమ్ము గర్భాశయం ముఖద్వారం క్యాన్సర్ పరీక్షలు నిర్వహణ జరిగింది. హోమీబాబా క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నాయకులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈఅవగాహన కార్యక్రమంలో సెయిల్ ప్రాజెక్ట్ ఉద్యోగులు, హోమి బాబా క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ సెంటర్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 82 మంది క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. 5 మందికి తదుపరి వైద్య పరీక్షలు అవసరమైనందున జిల్లాప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లి ప్రత్యేక వైద్య పరీక్షలు చేయనున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు అల్లం రెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్యాం ప్రసాద్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి యువ శాస్త్ర వేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర- వలేటి వారిపాలెం: విద్యార్థులు అందరూ సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని మంచి యువ శాస్త్ర వేత్తలుగా ఎదగాలని .చుండి ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ పదమటి శ్రీవేంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం చుండి ఆదర్శ పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వర్ మాట్లాడుతూ ప్రతిఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్సు దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు తయారు చేసిన అనేక ప్రయోగాలను ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన,క్విజ్ పోటీలను నిర్వహించారు.విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను ప్రదర్శించి వాటిలో మంచి ప్రయోగాలను సెలక్ట్ చేశారు. ప్రతిభ కనబరి చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. విద్యా ర్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. గెలుపొం దిన విద్యార్థులను ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జెమ్స్ పాఠశాలలో ఘనంగా సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పట్ట ణంలోని జెమ్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాల నందు జాతీయ సైన్స్ దినో త్సవం సందర్భంగా 100 ప్రాజె క్టులతో సైన్స్ ఫెయిర్ మరియు 6వ తరగతి నుంచి పదవ తరగతి వర కు సంబంధించిన అన్ని సైన్స్ ప్రాజెక్టుల పరికరాలతో నూతనంగా సైన్స్ ల్యాబ్ ను జెమ్స్ పాఠశాల కరస్పాండెంట్ మునీంద్రా రెడ్డి ప్రారంభించా రు.ఈ సందర్భంగా జెమ్స్ పాఠశాల కరస్పాండెంట్ మునీంద్రా రెడ్డి మాట్లాడుతూ రాపూరు మండలంలో మొట్టమొదటి సారిగా మన జెమ్స్ పాఠశాల నందు అన్ని రకాల సైన్స్ ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని పరికరాలతో కూడిన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెమ్స్ పాఠశాల చైర్మన్ స్వాతి రెడ్డి,ఫౌండర్ జనార్ధన్ రెడ్డి, జెమ్స్ పాఠశాల టీచర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యం నుంచే పరిశీలన, శాస్త్రీయ దృక్పథం అవసరం

విశాలాంధ్ర -నెల్లూరు : కొండాయ పాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా సైన్స్ దే నిర్వహించారు. విద్యార్థులు రకరకాల ప్రాజెక్టుల నమూనాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు మాట్లాడుతూ బాల్యం నుంచే పరిశీలన శాస్త్రీయ దృక్పథం విద్యార్థులకు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, కిరణ్, సోమేశ్వర రావు విద్యార్థులు పాల్గొన్నారు

దాహార్తిని తీర్చిన మున్సిపల్ అధికారులు

విశాలాంధ్ర - కావలి: నెల్లూరు జిల్లా కావలి పురపాలక సంఘం లోని 17వ వార్డు బుడంగుంట ఇందిరమ్మ కాలనీలో మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ డి ఈ సాయిరాం ఇంజనీర్లతో కలిసి శుక్రవారం పర్యటించడం జరిగింది ఆ ప్రాంతంలో రెండు నెలలుగా క్షుణ్ణంగా పరిశీలించి 9 వీధులలో గత కొన్నిసంవత్సరాల నుంచి ఉన్న మంచినీటి పైపుల సమస్యలను పునరుద్ధించడానికి మంచినీటి పైపులైను వేల్యూలను మరమ్మతులు చేయడం జరిగింది మంచినీటి పైపులైన్లకు ఎటువంటి అంతరాయం కలగకుండా చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జి శ్రావణ్ కుమార్ డిఈ సాయిరాం తెలియపరిచారు ఇకనుండి ఇందిరమ్మ బుడంగుంట కాలనీలో 9 వీధులకు ఎటువంటి మంచినీటి అంతరాయం లేకుండా ఎస్ ఎస్ ట్యాంక్ నుంచి మంచినీటి సరఫరా జరుగుతుందని తెలియచేయడం జరిగిందని బుడంగుంట ఇందిరమ్మ కాలనీ వాసులు కమిషనర్ జి శ్రావణ్ కుమార్ డిఈ సాయిరామ్ లకు కృతజ్ఞతలు తెలియపరిచారు

జెన్కో ఉద్యోగులు విధులకు సైకిల్



విశాలాంధ్ర-ముత్తుకూరు: మండలంలోని నేలటూరు వద్ద ఉన్న శ్రీ దామోదరం సంజీవయ్య సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుత్ ప్రాజెక్ట్ ఉద్యోగులు సైకిల్ పైన విధులకు రావాలని ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ సుధీర్ బాబు ఆదేశాలతో ఉద్యోగిని, ఉద్యోగులు గో గ్రీన్ ఇనీషియేటివ్ లో భాగంగా వారంలో ఒకరోజు సైకిల్ పై విధులకు హాజరవుతున్నారని ప్రాజెక్టు ఉద్యోగులు గో గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా శుక్రవారం ఉద్యోగులను సిఈ అభినందించారు. ఈ కార్యక్రమం చేపట్టి ఏడాది అయిందని వారు తెలిపారు.పై కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకుని కొంత మంది ఉద్యోగులు రోజు విధులకు సైకిల్ పై హాజరవుతుండడం హాజరవుతున్నారని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు: జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లావ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గంలో గ్రామాల వారీ గా రైతులకు అందుబాటులో వుండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో కాకుపల్లి బిట్-1, పెనుబర్తి, మాదరాజుగూడూరు, ఆమంచర్ల, దొంతాలి, గొల్లకందుకూరు, కందమూరు, వెల్లంటి, ములుమూడి, దేవరపాలెం, కొండ్లపూడి, సౌత్‌మోపూరు, పెద్దచెరుకూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

బీకామ్ విద్యార్థినులకు ప్రతిభ పురస్కారాలు

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: శ్రీ యజ్ఞ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఆదిత్య డిగ్రీ కళాశాల లో బీకామ్ గ్రూప్ మొదటి సంవత్సరం ఎగ్జామ్స్‌లో ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు డైరెక్టర్ యమున ప్రియదర్శిని డాక్టర్ పెంచల రెడ్డి , ప్రిన్సిపాల్ పుల్లయ్య చేతుల మీదుగా నగదు బహుమతులు ఇవ్వడం జరిగింది. ప్రతిభ కనపరచిన వారిని డైరెక్టర్ యమున ప్రియదర్శినిఅభినందించారు.

నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- జాయింట్ కలెక్టర్ కార్తీక్ వెల్లడి

విశాలాంధ్ర - దగదర్తి : నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు జాయింట్ కలెక్టర్ కార్తీక్ తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లావ్యాప్తంగా 298 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. కావలి నియోజకవర్గంలో గ్రామాలవారీగా రైతులకు అందుబాటులో వుండేలా ధాన్యం కొనుగోలు కేంద్రాలు పనిచేస్తాయని ఆయన చెప్పారు. కావలి మండలంలో ఆముదాలదిన్నె, అన్నగారిపాలెం 1, చెంచుగానిపాలెం, గౌరవరం, తాళ్లపాలెం, తుమ్మలపెంట 1,2, చెన్నాయపాలెం, పెదపుత్తేడుపాలెం, అనేమడుగు, సర్వాయపాలెం, రుద్రకోట, చలంచర్ల, కొత్తపల్లి, సిరిపురం లలో, అల్లూరు మండలంలో అల్లూరు-1, అల్లూరు-2, బీరంగుంట, నార్తుమోపూరు, సింగపేట, అల్లూరు-3,4, గోగులపల్లి, గ్రద్దగుంట, ఇస్కపల్లి-1,2 ఇందుపూరు, పురిణి లలో, బోగోలు మండలంలో బోగోలు-1, కడనూతల, జువ్వలదిన్నె, జెపి గూడూరు, ఎనుగులబావి, నాగులవరం, ముంగమూరు, కోవూరుపల్లి, బోగోలు, బిట్రగుంట, తాళ్లూరు లలో, దగదర్తి మండలంలో బోడగుడిపాడు, చెన్నూరు, దగదర్తి, ధర్మవరం (మనుబోలుపాడు), దామవరం (కేకే గుంట), దుండిగం, కాట్రాయపాడు, వెలుపోడు, ఉలవపాళ్ల, శ్రీరామపురం (పెద్దపుత్తేడు), తడకలూరు, తురిమెర్ల లలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లకు సంబంధించి సిబ్బందిని నియమించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

డాక్టర్ కి ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని కుల్లూరు ప్రాథమిక కేంద్రంలో విధులు నిర్వహి స్తున్న డాక్టర్ ప్రియాంక, ఐదు సంవత్సరాలుగా డాక్టర్ గా పని చేస్తూ తాజా ఫలితాల్లో అనంతపురంలో పీజీలో సీట్ వచ్చింది. అందు వలన, శుక్రవారం రోజు రిలీవ్ అయిన సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆత్మీయ వీడ్కోలు పలికారు ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ, ఇన్ని సంవత్సరాలు అందరూ సహాయ సహకారాలతో విధులు నిర్వహించనని ఇప్పుడు ఇక్కడినుంచి వెళ్తుంటే చాలా బాధాకరంగా ఉందని సిబ్బందికి తెలిపారు, ఈ ఆత్మీయ వీడ్కోలులో , డాక్టర్, అన్వర్ భాష,సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, పీహెచ్ సి, పరిధిలోని స్టాఫ్ నర్సులు ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

స్పెషల్ గ్రీవెన్స్ డే

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని మదన్నగారి పల్లి భూముల రిసర్వ్ కి సంబంధించి సోమవారం రోజు స్పెషల్ గ్రీవెన్స్ డే జరుగుతుందని ఈ గ్రీవెన్స్ డే కి జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ హాజరు అవుతారని తాసిల్దార్ శ్యామ్ సుందర్ రాజు తెలిపారు

రాష్ట్రగతిని మార్చే అద్భుతమైన బడ్జెట్: ఎమ్మెల్యే వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2025-26 బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. వ్యవసాయ రంగాన్ని ఆదుకుంటాం అన్న ఎన్నికల నినాదాన్ని బడ్జెట్లో కేటాయింపుల ద్వారా ఆచరణలో అమలు చేసి చూపించారని ఆమె హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా మార్చేలా జలవనరుల శాఖకు అధిక కేటాయింపులు చేశారన్నారు.బీసీల సంక్షేమానికి సబ్ ప్లాన్‌తో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని ఆమె ప్రశంశించారు. ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌లో తొలిసారిగా తెలుగు భాషకు రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్లు కేటాయించడం పై ఆమె ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని అభినందించారు. విద్య, వైద్యం పారిశ్రామిక రంగాలకు పెద్ద పీట వేస్తూనే మరో వైపు పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సంక్షేమానికి బాటలు వేసి అన్ని వర్గాలకు సమన్యాయం చేసేన బడ్జెట్ అని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి తమ అభిప్రాయంవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక, వ్యవసాయ శాఖ మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెం నాయుడు గార్లను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు.

ఆర్డీవో ఆఫీస్ వద్ద మునిసిపల్ కార్మికులు ధర్నా: సీఐటీయూ

విశాలాంధ్ర -కావలి: సిఐటియు అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో మునిసిపల్ కార్మికులు ఈరోజు కావలి ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డిఓ సన్నీ వంశీ కృష్ణకి అర్జీ ఇవ్వడం జరిగింది. అనంతరం సిఐటియు నాయకులు ఆ సంఘం గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అప్కాస్ ను రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీల్లో పెట్టి మునిసిపల్ కార్మికులను ఏజెన్సీలకు అప్పచెప్పాలని చూస్తుందని ఇది సరి అయిన విధానం కాదని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఆ విధానాన్ని తీసేసి గత విధానాన్ని మరలా తీసుకురావాలని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు చూస్తున్నారని గత ప్రభుత్వము కంటే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయితే కార్మికులకు మెరుగైన వసతులతో పాటు పర్మినెంట్ చేస్తారని కార్మికులు ఆలోచించి ఓట్లు వేసి గెలిపించారని గెలిచిన తర్వాత పర్మనెంటు చేయకపోగా ఉన్న అప్కాస్ నే తీసివేసి కార్మికులను ఇబ్బందులకు గురిచేయాలని చూడటం ఇది విచారకరమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి గారు మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి మాది కార్మికుల ప్రభుత్వమని నిరూపించుకోవాలని కోరారు. కార్మికులను పర్మినెంట్ చేసేంతవరకు దశలవారీ పోరాటాన్ని కొనసాగిస్తామని పోరాటాలు ద్వారానే కార్మికులు హక్కులు సాధించుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి. తిరుపాలు సిఐటియు నాయకులు వై కృష్ణమోహన్, జి మధుసూదన్ రావు, వై కృష్ణయ్య యూనియన్ నాయకులు తురక సీనయ్య బి. మహేష్, ఒంగోలు రమేష్, కే బాబు, ఎం పోలయ్య, ఎస్ ఆనందరావు, క్రాంతి కుమార్ మహిళా నాయకులు రాజ్యలక్ష్మి, పి చిన్నమ్మ, అనిత జ్యోతి, సుకన్య తో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు

కనుల విందుగా ఆదిదంపతుల కల్యాణం

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ వర్ధని సమేత నీలకంటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఆదిదంపతుల కళ్యాణ మహోత్సవం కనుల పండగ గా వేద మంత్రముల తోడ వేద పండితులు మరియు కైకాల కులస్తులచే ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఉభయ దేవరులతో ముక్కంటి చూపులను ఆకర్షించే విధంగా భక్తులను కనువిందు చేశారు కళ్యాణ మహోత్సవం అనంతరం ప్రసాద వినియోగం మరియు అన్న సంతర్పణ అనంతరం ఉభయ దేవరులతో స్వామివారి గ్రామోత్సవం కైకాల యూత్ ఫోర్స్ స్వయంగా స్వామి అమ్మవార్లను భుజాలు మోసుకుని పురవీధుల్లో తిరుగుతూ స్వామి దివ్య మంగళ స్వరూపాన్ని భక్తులకు దర్శన భాగ్యం కలిగే విధంగా ప్రతి ఇంటికి పెళ్లి కుమారుడుగా ఉన్న స్వామివారిని అమ్మవార్లను ఊరేగించారు ఈ కార్యక్రమంలో కైకాల సామాజిక వర్గానికి చెందిన వందల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు స్వీకరించారు

పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా అనుమతులు:జెసి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు జాప్యం లేకుండా అనుమతులను మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ కార్తీక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తుల పురోగతి, పిఎంఈజిపి రుణాల మంజూరు, క్లస్టర్ డెవలప్‌మెంటు ప్రోగ్రాం మొదలైన అంశాలను జిల్లా పరిశ్రమలశాఖ జిఎం ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటవుతున్న పరిశ్రమలకు సంబంధించి అన్ని అనుమతులను ఆయాశాఖల అధికారులు సత్వరమే మంజూరు చేయాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్దిష్ట గడువు కంటే ముందుగా అనుమతులను ఇవ్వాలన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఏపీఐఐసీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని, ఆ మేరకు అనువైన స్థలాలను ఎంపిక చేసి నివేదిక పంపాలని ఏపీఐఐసి అధికారులను ఆదేశించారు. నారంపేట మెగా ఇండస్ట్రియల్ పార్క్ వద్ద విద్యుత్, తాగునీరు ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపిఐఐసి జడ్ఎం శివకుమార్, డిప్యూటీ జోనల్ మేనేజర్ సురేష్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఎల్‌డిఎం శ్రీకాంత్ ప్రదీప్, ఇరిగేషన్ ఎస్ఈ దేశ్‌నాయక్, డిటిసి చందర్, ప్రింటింగ్ క్లస్టర్ నిర్వాహకులు బూదూరు మల్లికార్జున్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కేశవరావు, కమిటీ సభ్యులు ఎపికె రెడ్డి, ఒమ్మిన సతీష్ పాల్గొన్నారు.